# 55

# “క్రైస్తవుడు ఎలా కన్పిస్తాడు?”

## (12:14-16)

తరగతులలోను, ప్రసంగాలలోను “క్రైస్తవుడు” అనే పదాన్ని ఉపయోగించడం ఒక చిన్న పిల్లవాడు అనేకసార్లు విన్నాడు, గాని దాని అర్థమేమో వానికి నిశ్చయంగా తెలియకపోయింది. “డాడీ, క్రైస్తవుడంటే ఏమి?” అని ఆ బాలుడు తన తండ్రిని అడిగాడు. క్రైస్తవుడంటే క్రీస్తుకు చెందినవాడు అని చెప్పి, ఒకడు ఎలా క్రైస్తవుడైయుంటాడో అతడు ఆ బాలునికి వివరించాడు. ఆ బాలుడు యింకను ఆశ్చర్యపడుతునే ఉండగా, వానికి అతడు యిలా చెప్పాడు, “క్రైస్తవుడంటే ఫలాని విధంగా జీవించాలి. నేను రోమా 12 చదువుతున్నాను, విభిన్నమైన పరిస్థితులలో క్రైస్తవుడు ఎలా నడుచుకోవాలో మంచి సంగ్రహము ఆ అధ్యాయంలో కన్పిస్తుంటుంది.” రోమా 12:9-16వరకు అతని నోట్సు తీసికొని చదివి, “క్రైస్తవుడు ప్రేమించువాడు, స్వార్థ రహితుడు, ఉత్సాహముతో కూడినవాడు, క్రమమైనవాడు, సహాయం చేసేవాడు, కృపగలవాడు, దయగలవాడు, మరియు వినయశీలి.”[1] ఆ బాలుడు తన తండ్రి మాటలను యోచించి, “నేనెప్పుడైనా క్రైస్తవుని చూచానా?” అని అతనిని అడిగాడు.

ప్రతి క్రైస్తవుడు రూపాంతరము పొందిన జీవితాన్ని జీవించాలని పౌలు రోమా 12:2లో కోరాడు. 9నుండి 16 వచనాలవరకు, రూపాంతరము పొందిన జీవితపు ఉదాహరణలను - అంటే, క్రైస్తవుడు ఎలా కన్పిస్తాడో ఆ విధానాన్ని అతడు చూపాడు. “ప్రేమించడానికి సవాలు” అంటూ మనం 9నుండి 13 వచనాలు చదివాం. ఈ పాఠంలో మిగిలిన మూడు వచనాలను చర్చించుదాం. పౌలు జాబితాలో ఏ క్రొత్తదనం లేదు. వీటివంటి హెచ్చరికలను అతని పాఠకులు తరచుగానే వినియుంటారు, కాని విశ్వాసము వలన నీతిమంతులుగా తీర్చబడినవారి జీవితంలో యిది సహజమైన ఫలితమైయుండాలని పౌలు వారిని కోరుతున్నాడు.

మొదటి శతాబ్దంలో ఎలాగో నేడును పౌలు హెచ్చరికలు అంతే పట్టింపుగలవై ఉన్నాయి. R. C. Bell యిలా రాశాడు, “మన కష్టం అర్థం చేసికొనడంలో కాదుగాని, ఈ లేఖన భాగం కోరేవాటికి లోబడడమే అయ్యింది.”[2] ఇతరులతో మన సంబంధాలను గూర్చి - సాటి క్రైస్తవులతో, మన పొరుగువారితో, స్నేహితులతో, కడకు మన శత్రువులతో సహా - ఉండవలసిన సంబంధాన్ని ఈ లేఖన భాగం నొక్కి చెప్పుతుంది. మూల వాక్యాన్ని మనం చదివేటప్పుడు, ప్రత్యేకింపబడిన పరిస్థితులలో “క్రైస్తవుడు ఎలా కన్పించాలనేది” మనం కనుగొంటాం. “నన్ను ఎరిగినవారు ‘క్రైస్తవుని ఎప్పుడైనా చూచియుంటారా?’ ” అనే మన ప్రశ్నను ప్రతి ఒక్కరు వేసుకోవాలి.

## క్రైస్తవుడు కృపగలవాడైయుంటాడు
## (12:14)

తన వ్యక్తిగత పరిచర్య కాలంలో, తన అనుచరులను ఈ లోకం ఎలా చూస్తుందో అనేదానికి సంబంధించి దిగ్భ్రమ కలిగించే ప్రతిపాదనలను ప్రభువు చేశారు. "నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డ మాట లెల్ల పలుకుదురు" (మత్తయి 5:11) అని తన శిష్యులతో చెప్పారు. మరల, "మిమ్మును ద్వేషించి వెలివేసి నిందించి మీ పేరు చెడ్డదని కొట్టివేతురు" అని ఆయన తెలిపారు (లూకా 6:22). ఆలాటి పరిస్థితులలో క్రైస్తవుడు తన్నుతాను కనుగొనినప్పుడు క్రైస్తవుడు "ఎలా కన్పించాలి?" ఆ విధంగా దేవుని బిడ్డ చూడబడినప్పుడు, అతడు కృపగలవాడుగా ఉండాలి: "మిమ్మును హింసించువారిని దీవించుడి[3]; దీవించుడి గాని శపింపవద్దు." ఈ అధ్యాయం చివరి అయిదు వచనాలలో (రోమా 12:17-21), వివరించబోయే ఒక అంశాన్ని ఈ వచనాలు పరిచయం చేస్తాయి.

"దీవించు" అనేది *eulogeo* నుండి వచ్చింది. "Eulogy" అని మనం అనే పదానికి క్రియా రూపం, "మంచి మాట" అనేది దాని అక్షరార్థం. (*eu* నుండి ["మంచి" లేక "మేలైన"] + *logos* ["వాక్యము"])[4] "eulogize" ఒకడు తన పక్షంగా "ఒక మంచి మాట పలుకుట." ఈ సందర్భంలో, *eulogeo* మనపై చెడ్డ మాటలు పలుకువారికి దేవుని పక్షంగా "మంచి మాట పలుకుట." "శాపము" (*ara* ["శపించుట"] అది *kata* చే తీవ్రం చేయబడింది) "శాప వచనాలను" పలకడాన్ని అది సూచించదు[5] అది "దీవించుటకు" వ్యతిరేకమైనదాన్ని సూచిస్తుంది: మనలను హింసించినవారి మీద దేవుని శాపాలను పలుకుటను సూచిస్తుంది. CEV 14వ వచనాన్ని యిలా తర్జుమా చేస్తుంది: "నిన్ను హింసించు ప్రతి ఒక్కరి మీద దీవించుమని దేవుని అడుగు. ఆయన వారిని దీవించుమని అడుగు గాని వారిని శపింప గోరకు." ఈ వచనం క్రీస్తు బోధను ప్రతిధ్వనిస్తుంది: "మిమ్మును శపించువారిని దీవించుడి, మిమ్మును బాధించువారికొరకు ప్రార్థనచేయుడి" (లూకా 6:28; మత్తయి 5:44 చూడు).

ఆక్షేపణను నేను యిక్కడ ఎదురు చూస్తున్నాను: "అయితే అది అసాధ్యం!" అది కష్టమన్న మాట వాస్తవమే గాని అది అసాధ్యమైనది కాదు. "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని ఆయన పలికినప్పుడు, సిలువపై యేసు చేసింది అదియే (లూకా 23:34). స్తెఫను చేసింది కూడా అదియే. రాళ్లు రువ్వి చంపబడుతుండగా, "ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని" గొప్ప శబ్దముతో పలికాడు (అపొస్తలుల కార్యములు 7:60). పౌలు అదే చేశాడు. కొరింథీయులకు అతడు యిలా తెలిపాడు, "నిందింపబడియు దీవించుచున్నాను" (1 కొరింథీయులకు 4:12).

దేవుని బిడ్డయైనందుకు ప్రాథమికంగా హింసింపబడుతున్న దానిపై రోమా 12:14 దృష్టి నిలిపింది, కాని హింసింపబడే యితర పరిస్థితులకు కూడ దీన్ని వర్తింపజేయవచ్చు. ప్రజలు ఎల్లప్పుడు యితరులకు దయ చూపని ప్రజల మధ్య

జీవించుతున్న కారణాన కూడ క్రైస్తవులు కొన్నిసార్లు చెడ్డగా ట్రీట్ చేయబడతారు. ఆలాటి పరిస్థితుల్లో, అవిశ్వాసులు తరచుగా శపిస్తారు – కాని క్రైస్తవుడు దీవిస్తాడు. (దాని మూలం ఎక్కడనుండియైనా) హింస వచ్చినప్పుడు, "క్రైస్తవుడు ఎలా కన్పిస్తాడు?" క్రైస్తవుడు కృపగలవాడైయుంటాడు.

## క్రైస్తవుడు సహానుభవము గలవాడైయుంటాడు (12:15)

క్రీస్తును వెంబడించేవాని మరొక లక్షణమేమంటే, అతను సహానుభవముగలవాడై ఉండాలి (స్వభావ తుల్యత). "సంతోషించువారితో సంతోషించుడి; ఏడ్చువారితో ఏడువుడి" (15 వచనం) అని పౌలు వ్రాశాడు. సాటి క్రైస్తవులతో ఉండవలసిన సంబంధంతో ప్రత్యేక వర్తింపు ఈ హెచ్చరిక కలిగియుంది. రోమా 12లోని తొలి భాగమందు, "[ఆత్మ సంబంధమైన] శరీరమను [సంఘమందు] సభ్యులు ఒకరికొకరు అవయవములైయుండి నట్టు" పౌలు నొక్కి చెప్పాడు (4, 5 వచనాలు). కొరింథీయులకు వ్రాస్తూ, "కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును" అని పౌలు చెప్పాడు (1 కొరింథీయులకు 12:26).

రోమా 12:15 సంఘ సభ్యుల మధ్య సన్నిహితత్వాన్ని ముందుగా ఊహిస్తుంది. ప్రతివారము యితర క్రైస్తవులతో చేరి కేవలం ప్రభురాత్రి భోజనం చేయడంవలన ఈ సన్నిహితత్వం సాధించ వీలుపడదు. బైబిలు తరగతులకును, ఆరాధనా కార్యక్రమాలకు ముందును తరువాతను క్రైస్తవులు ఒకరితో నొకరు మాట్లాడుకొనడంవలన అది రాదు. ఇవన్నీ ముఖ్యమైనవే, కాని 15వ వచనం యింకా అధికంగా కోరుతుంది. ఓక్లహోమా క్రైస్తవ విశ్వవిద్యాలయంలోని ఒక ఉపాధ్యాయుడు తనకు తాను తన్నుగురించి ఆలోచించు కొనేవాడనని అంగీకరిస్తాడు, అయినా అతడు తన విద్యార్థులకు యిలా చెప్తుతాడు: "స్వాభావికంగా మనం బయటికి పోవువారం అయినా కాకపోయినా, ప్రజల జీవితాల్లో మనం గాఢంగా పనిని చేయడానికి మనం పిలువబడ్డాం."[6] జీవితంలోని ఆలాటి సంఘటనలలో ఒకరితోనొకరం పాలుపొందుతుండగా – జన్మలు, వివాహాలు, మరియు చావులు, నవ్వును, కన్నీటిని మనకు తెస్తుంటాయి.

క్రీస్తు శరీరములో వాస్తవానికి ఈలాటి సన్నిహిత సంబంధాలను ఎలా పెట్టుకోగలం? కీలకమైన మాటలు "లక్ష్యపెట్టు" మరియు "పంచిపెట్టు" అనేవే. క్రీస్తునందున్న మన సోదర సోదరీల జీవితంలో ఏమి సంభవించుతుందో మనం లక్ష్యపెట్టాలి. అప్పుడు మన జీవితాలలోనికి మంచి, చెడ్డ అనే రెండింటిని మనతోటి క్రైస్తవులతో పంచుకోవలసి ఉంటుంది.

15వ వచనంలోని సందర్భం కేవలం దేవుని ప్రజలతో మనకుండవలసిన సంబంధాన్ని ప్రాథమికంగా సూచిస్తున్నా, ఆ లేఖన భాగానికి విశాలమైన వర్తింపు చేయబడవచ్చు. ఎవరితో సంబంధం కలిగియుండడానికి క్రైస్తవుడు వస్తాడో వారి జీవితాలయందు క్రైస్తవుడు ఆసక్తి, అభిలాషగలవాడైయుండాలి, వారినందరిని తాను

చేసిన మేలుతో ప్రభావితులను చేయాలి. ఇతరులకు మేలు చేయడం మంచిది కనుక ఆతడలా చేస్తాడు. కొన్నిసార్లు అలా చేయడంవల్ల జనులు తమకు సుఖదుఃఖాలు కలిగే సున్నిత క్షణాల్లో సువార్తకు అధిక విధేయతను చూపుతారు. వారి జీవితాల్లో ఆ సంఘటనలు కన్నీళ్ళను, ఆనందాన్ని తెస్తాయి.

వచనం 15లోని పౌలు ఉపదేశము మరి ఎక్కువ సవాలుగా చేయనిమ్ము. నీకు చెడ్డ విషయాలే సంభవించుతున్నట్టున్న కాలంలో, మరొకనికి మేలు సంభవిస్తుంటే ఏమౌతుంది?[7] ఆలాటివానితో నీవు ఆనందించగలవా? ఒకడు నీకు కీడు చేస్తునే ఉన్నాడు, అతని జీవితం తటాలున విపత్తుతో నింపబడినట్టయితే ఏమౌతుంది? అతనితో నీవు ఏడ్వగలవా లేక "తగిన శాస్తి వానికి జరిగిందని" నీవు తలంచుతావా? "నీవు వర్ణించిన పరిస్థితుల క్రింద ఒకనితో సంతోషించుటయైనా లేక ఏడ్వడమైనా అసహజమని" నీవు ఆక్షేపించవచ్చు. అది నిజమే. అది స్వాభావికమే, అయితే దేవుని సహాయముతో శరీరము యొక్క సహజమైన అపేక్షలకు పైగా నిలిచియుండాలని క్రైస్తవులకు సవాలు చేయబడింది.

ఒక క్రైస్తవుడు ఎవనితోనైనా పాడగలడు, బాధననుభవింపగలడు. క్రైస్తవుడు సహానుభవముగలవాడైయుంటాడు.

## క్రైస్తవుడు వినయంగలవాడైయుంటాడు (12:16)

16వ వచనంలో యితరులకంటే తాము శ్రేష్ఠులమని తలంచేవారితో పౌలు మాట్లాడు తున్నాడు: ఎందుకంటే వారికి ఎక్కువైన ధనమో లేక అధికారమో ఉంది; వారు ఎక్కువ నేర్పుగలవారు లేక ఎక్కువ విద్యగలవారు; లేదా యితర అనేక కారణాలను బట్టి ఘనులుగా భావించేవారు. ఎక్కువ కాలం క్రైస్తవులైనందున కూడ యితర సభ్యులకంటే స్థానిక సంఘంలో అధికులనుకునేవారికి కూడ దీన్ని వర్తింపజేయవచ్చు; లేక బైబిల్లో ఎక్కువ జ్ఞానమున్నందుకు, సంఘపు పనిలో చురుకుగా ఉన్నందుకు, ఎక్కువ భక్తిగా జీవించుతున్నందుకు అధికులనే భావం తగదు.

### స్వభావం (వైఖరి)

పౌలు యిలా ఆరంభించాడు, "ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి" (16ఎ వచనం). మనం నమ్మి ఉపదేశించేవాటియందు "ఏక మనస్సు కలిగియుండుడి" అని మరో చోట సవాలు చేయబడ్డాం (1 కొరింథీయులకు 1:10). ఇక్కడ, "అందరియెడల ఒకే విధముగా మసలుకొనడం; యిష్టుడు అనే ఆటలాడకండి" అని అన్నట్టు గోచరిస్తుంది. "ప్రతి ఒక్కరిని సమానమైన దయతో భావించుడి" అని JB అంటుంది.

### సహవాసం

"హెచ్చువాటియందు[8] మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులైయుండుడి" అంటూ మూల వాక్యం కొనసాగింది (రోమా 12:16బి). నేటివలెనే పౌలు దినాల్లో

కూడ స్వపక్షమందలి దురభిమానం ఉండేది. సంఘ కూడికల్లో ఒక పేదవాడు, ఒక ధనికుడు ఎలా వేరుగా చూడబడేవారో యాకోబు చిత్రించాడు (యాకోబు 2:1-9 చూడు). మురికిగాను, చినిగిపోయిన దుస్తులతో సంపదగల సంఘపు ఆరాధనా కార్యక్రమానికి హాజరయ్యిన కథ ఒకటి చెప్పబడింది. అతడు వచ్చి ఎవరి వస్త్రాలు, ఆభరణాలు ఐశ్వర్యాన్ని చాటుతున్నాయో ఆమె ప్రక్కన క్రింద కూర్చున్నాడట. వచ్చిన ఆ సందర్శకుని నుండి ఎంత దూరం జరగగలదో అంత దూరం జరిగింది. అంతలో చర్చి బిల్డింగ్ లోనికి వచ్చేవారికి స్థలం చూపే ఒకడు ఆమె ప్రక్కగా వెళ్లుతుండగా, "నాకు కొట్టే వాసన నీకు కూడా కొడుతుందా?" అని బిగ్గరగా గుసగుసలాండిందట. అతడు గాలిని వాసన చూచి, "అవును, అహం – ప్రాధాన్యత అనే వాసన కొట్టుతుందని" అతడు బదులిచ్చాడు.

క్రైస్తవ్యం గొప్పగా సమానత్వం చేసేదైయుంది (గలతీయులకు 3:28). క్రీస్తు, హోదా వ్యత్యాసాన్ని గాని లేక కుల విధానాలను గాని చూచేవారు కారు. Abilene Christian College (now University) అబిలీన్ క్రైస్తవ కళాశాలకు నేను వెళ్లినప్పుడు, ఆ కళాశాల అధ్యక్షుడు, కళాశాల క్రీస్తు సంఘం యొక్క పెద్దలలో ఒకడు. ఆ కళాశాల ద్వార పాలకుడు కూడా పెద్దలలో ఒకడైయున్నాడు – ఆ యిద్దరు పెద్దల మీటింగులో కూర్చున్నప్పుడు, ఒకరి అభిప్రాయమెలాగో రెండవవాని అభిప్రాయం కూడ అంతే ప్రాముఖ్యంగా ఉండేది.

పౌలునాటి పరిస్థితికి తిరిగి వచ్చినప్పుడు, అనేక స్థానిక సంఘాలలో అధిక శాతం పేదలే సభ్యులుగా ఉండేవారు (1 కొరింథీయులకు 1:26-28). పైగా, యజమానులు, బానిసలు కూడ క్రైస్తవులైనవారు ఉండేవారు (ఎఫెసీయులకు 6:5-9 చూడు). తొలిసారిగా యజమానుడును అతని బానిసయు ఒకని ప్రక్కన ఒకడు కూర్చుండి సంఘ కూడికలలో ప్రభురాత్రి భోజనం చేసేటప్పుడు ఎలాటి వ్యక్తిగతమైన ఉద్వేగాలు పైకి లేచియుంటాయో నీవు ఊహించగలవా?

ప్రజలందరి యెడల క్రైస్తవులుగా మసలుకొనడానికి దేవుడు మనకు సహాయము చేయును గాక. దాదాపు ప్రతి స్థానిక సంఘంలోను, కనీసం ఒక్కరైనా దానికి చెందినవారు కానట్టు లేదా సిగ్గుతో బాధాకరంగా ఉన్నట్టుంటారు. ఆలాటి వ్యక్తులను క్రైస్తవులు వెదకి, వారిని దర్శించుతూ, సహాయం చేస్తూ, వారి ప్రేమను, అంగీకారమును వారికి పంచుతుంటారు.

16వ వచనంలోని ఈ భాగాన్ని నేను విడువక ముందు, "lowly" అనేది "దీనులైన [ప్రజలకు]" బదులు, "తక్కువ [వాటియందు]" అని తలంచుతారని ప్రస్తావించవలసి యుంది. TEV "వినయమైన బాధ్యతలు" అని అంది. "హీనమైన పనిచేయ నిష్టపడుట" అని NIV footnoteలో ఉంది. పౌలు చెప్పనుద్దేశించినది యిదో కాదో, ఈ సత్యము ఆలోచింప దగినదైయుంది. అల్పమైన పనులు చేయలేని "ఉత్తములుగా" మనలను మనం ఎంచుకో కూడదు. తన శిష్యుల పాదాలను కడిగినప్పుడు ప్రభువైన యేసు బానిసవాని పనిని చేశారు (యోహాను 13:5-17). తన స్వహస్తములతో పనిచేసి, అపొస్తలుడైన పౌలు తన్ను తాను పోషించుకున్నాడు (1 కొరింథీయులకు 4:12;

అపొస్తలుల కార్యములు 18:3). లోకమంతటిలో క్రైస్తవులు "లోక సంబంధమైన ఉద్యోగాలు" చేసికొంటూ, ఆదివారములలో క్రీస్తు సువార్తను ప్రకటించేవారున్నారు.

**హితోపదేశం**

రోమా 12:16ను పౌలు ఈ హితోపదేశంతో ముగిస్తున్నాడు: "మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు" (16సి వచనం; సామెతలు 3:7 చూడు). "అంతా తనకే తెలుసు" అన్నట్టు నటించే ఎవనినైనా నీవు ఎరిగియున్నావా? అది ఏ అంశమైనా సరే, ఆ అంశం మీద తనదే "అధికారమైయున్నట్టు" ఒప్పించ ప్రయత్నిస్తాడు. సాధారణంగా మనం ఆలాటి ప్రజలను దూరం చేసికొంటాం. Leon Morris యిలా రాశాడు, "తన దృష్టిలో తానే జ్ఞానిననుకునేవాడు, అరుదుగా యితరుల దృష్టిలో అలా కన్పిస్తాడు."[9] అయినా యితరులవైపు మన వ్రేలిని చూపడం పౌలు ఉద్దేశం కాదు, కాని మనలను మనం పరీక్షించుకొనడమే అయ్యుంది. బైబిలు సంబంధమైన జ్ఞానంలోనే గాని, లేక "సాధారణమైన జ్ఞానంలోనే గాని," నిజముగా జ్ఞానులైనవారు తమకు తెలియనివి తాము గ్రహించనివి ఎన్నో ఉన్నట్టు గుర్తెరుగుతారు.

"క్రైస్తవుడు ఎలా కన్పిస్తాడు"? అతడు వినయముగా ఉంటాడు. అతడు ఇతర క్రైస్తవులతో డీల్ చేసేటప్పుడుగాని, లోకంలో ఉన్నవారితో డీల్ చేసేటప్పుడు గాని యిది నిజమైయుంటుంది. ప్రతివానిని అతడు గౌరవించి అంగీకరిస్తాడు, అతడు యితరులకంటే శ్రేష్ఠుడనే భావాన్ని కనుపరచడు. "కొన్ని రకాలైన అతిశయం ఎదుటి వానిని తక్కువగా చూచేవానికంటే హీనమైనది" అని John R. W. Stott అన్నాడు.[10]

ఇక్కడ నేనొక విషయాన్ని చెప్పాలి. "అంగీకారమంటే అనుమతినివ్వడం కాదు."[11] వారి విశ్వాసాలను జీవిత విధానాలకు సమ్మతించకుండ యితరులకు మనం గౌరవం చూపవచ్చు. యేసు "పాపుల స్నేహితుడని ..." పిలువబడ్డారు (మత్తయి 11:19), అయితే వారికి ఆయన సందేశమేమంటే, "ఇకను పాపము చేయకుము" (యోహాను 8:11).

మరొక వర్తింపును ఆలోచించుదాం. మనం "అప్పర్ క్లాస్" అని పిలిచేవారికి పౌలు ప్రత్యేకించి అడ్రస్ చేస్తున్నాడు, కాని, వారి జీవితపు అంతస్థులు ఎలాటివైనా, రోమా 12:16 సందేశం ప్రజలందరికి అవసరమైయుంటుందని నా అనుభవం అంటుంది. డబ్బులేనివారు కలవారిని గూర్చి ఒక విధంగా మాట్లాడడాన్ని నేను విన్నాను. విద్యలేనివారు పెద్ద డిగ్రీలు గలవారిని గూర్చి తమాషాగా మాట్లాడడాన్ని నేను విన్నాను. ఏదో యొక కారణాన్ని బట్టి, యితరులకంటే మనం శ్రేష్ఠులమని ఆలోచించే స్వాభావికమైన కోర్కె ఒకటి ఉంటుంది: మనం ఎక్కడ నివసిస్తున్నామో, దేహపు రంగునుబట్టి, రాజకీయ సంబంధాలను బట్టి ఇలాటి తలంపులొస్తాయి – నీవు జాబితాకు సంగతులను చేర్చవచ్చు. ఈలాటి విషయాలు క్రైస్తవునికి ముఖ్యమైనవైయుండవు. అతడు ప్రజలందరిని ప్రేమిస్తాడు, వినయంగా ఉంటాడు.

## ముగింపు

రోమా 12:9–16కు మనం రెండు పాఠాలను ఉపయోగించాం. మనం లోకానికి భిన్నంగా ఉండాలని క్రీస్తు కోరుతున్నట్టు ఈ వచనాలు తేటపరుస్తున్నాయి. క్రైస్తవులెల్లరు ప్రేమగలవారుగాను, స్వార్థ రహితులుగాను, ఉత్సాహకరంగాను, పొందికగాను, సహాయకరంగాను, కృపగలవారుగాను, సహానుభవము గలవారుగాను, వినయముగాను ఉండడానికి అతడు పిలుపునిచ్చాడు. నీవు వ్యక్తిగతమైన వర్తింపుచేసికొంటున్నావని నేను నిరీక్షిస్తున్నా: "క్రైస్తవుడెలాటివాడో నా చుట్టునున్న జనులు చూచి ఉంటారా?"

రోమా 12:9–16లో, లోకము యొక్క మాదురులకును, ప్రమాణములకును మించినవారుగా మనం ఉండాలని ప్రభువు పోటీపడమంటున్నారు. ఆయన సహాయముతో మనం ఈ పని చేయగలమని ఆయన చెప్పారు. సవాలును అంగీకరించి, క్రైస్తవుడు ఎలా జీవించాలో అలా జీవించడానికి ప్రయాసపడదామా లేక మన జీవితాలను మార్చుకోకుండగనే పౌలు మాటలు విందామా?

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ ప్రసంగం చేసినప్పుడు, ఒకడు ఎలా క్రైస్తవుడు కావాలో నీ శ్రోతలకు చెప్పు (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38). త్రోవ తప్పిన క్రైస్తవుడు తిరిగి ఎలా పునరుద్ధరింపబడవచ్చో చెప్పు (అపొస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9). పాఠంలో ఉన్నట్టు "ప్రేమించుటకు పిలుపునిమ్ము (12:9–13)," నేను ఒక వచనానికి ఒకే హెడ్డింగ్ యిచ్చాను; గాని నీవు 3వ వచనంతో ఎక్కువ హెడ్డింగ్స్ యివ్వవచ్చు.

---

సూచనలు

[1]రోమా 12:9–16ను ఒకే స్టడీగా చేయగోరితే, ఈ అంశాలనే నీ మెయిన్ పాయింట్స్‌గా చేసికోవచ్చు– (వచనానికి ఒకటి చొప్పున) ప్రేమ యొక్క తొలి అయిదు లక్షణాలను "ప్రేమించుటకు పోటీ (12:9–13)" అనే పాఠంలో మనం చూడవచ్చు. [2]R. C. Bell, *Studies in Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1957), 138. [3]"You" అనే దానికైన గ్రీకు పదం కొన్ని ప్రాచీన ప్రతులలో లేదు. ... [4]Adapted from W. E. Vine, Merril F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 69. [5]ఈలాటి భాష వేరొక చోట ఖండించబడింది. ఉదాహరణకు, కొలొస్సయులకు 3:8 "బూతులు" ("filthy communications"; KJV). [6]Luke Hartman, "God's Call to Love," sermon preached at Eastside church of Christ, Midwest City, Oklahoma, 17 July 2005. [7]నీవెక్కడ నివసిస్తావో దానికి తగిన చిత్రాలను జతచేయి. "మీకు తగిన గుర్తింపును అతడు పొందాడు" లాంటివి. [8]"High" (hupselos) అనే విశేషణపు రూపంనుండి "haughty" వచ్చింది. "హెచ్చువాటియందు [things] మనస్సునుంచడమనేది" గ్రీకు తర్జుమా. "Things" అనేది సరఫరా చేయబడిన పదం (KJV చూడు). "People" అనేది సష్టె చేస్తుందాలి అని కొందరు అనుకుంటారు. ముఖ్యమైనవారినుండి ఆదరణను కోరుకోకు. సాధారణ జనుల సాంగత్యంతో ఆనందించు. [9]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 451. [10]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The

Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 333.

[11]Richard A. Batey, *The Letter of Paul to the Romans,* The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 155.